క్లుప్తంగా

రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేయండి

ఖలీల్‌వాడి : భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు సోమవారం ప్రజావాణిలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈనెల 2న కలెక్టర్‌కు వినతి పత్రం అందించామని దీనికి ఎలాంటి స్పందన లేకపోవడంతో మళ్లీ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ నాయకులు సుమన్ మహారాజ్, ప్రేమ్ మహారాజ్, జిల్లా డీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి అనిల్ మహారాజ్, వివిధ మండలాల డీఎస్పీ అధ్యక్షులు రాజేశ్వర్ మహారాజ్ తదితరులున్నారు.

22వ రోజుకు చేరిన సమ్మె



సిరికొండ : ఉద్యోగ భద్రత కొరకు ఐకేపీ వీవోఏలు చేపట్టిన సమ్మె సోమవారంకు 22వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా వీవోఏలు మండల సమాఖ్య కార్యాలయం ఎదుట టెంట్‌లో బైఠాయించారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న వీవోఏలకు ఐఎఫ్‌టీయూ నాయకులు రమేశ్ సంఘీభావం తెలిపారు. సంఘం మండలాధ్యక్షుడు మూన్‌సింగ్, రాంచందర్, శ్యామల, సునీత, స్వరూప, వర్ష తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం పాటుపడండి



ఖలీల్‌వాడి : కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని లేకపోతే కర్ణాటకలో వచ్చిన ఫలితాన్నే చవిచూడల్సి వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. సీపీఐ ఇంటింటికి ప్రచారంలో భాగంగా నగరంలోని రైల్వే స్టేషన్ ఎదుట, ప్రధాన వీధుల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోడీ ఒకే దేశం–ఒకే పన్ను అని జీఎస్టీ తెచ్చి ఎక్కడ కూడా ధరలు తగ్గించలేక పోయారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడం మానుకొని ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాలకు సమన్యాయం పాటించాలన్నారు. సీపీఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై ఓమయ్య, సీపీఐ జిల్లా నాయకులు బి రఘురాం, హన్మాండ్లు తదితరులున్నారు.

తడిసిన ధాన్యం కొనాల్సిందే..



సిరికొండ : అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహన్ డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ధాన్యం కుప్పలను రైతు సంఘం నేతలతో కలిసి ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తడిచిన ధాన్యంను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేయడమే తప్ప ఆచరణలో ఎక్కడ అమలు కావడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, గంగారం, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ యాప్‌ను వినియోగించుకోవాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : సెల్‌ఫోన్ పోయిన వారు సీఈఐఆర్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మహేష్ సూచించారు. మోపాల్‌కు చెందిన కెంపు రంజిత్ ఫోన్ పడిపోవడంతో సోమవారం యాప్ ద్వారా గుర్తించి ఆయనకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫోన్‌కు సంబంధించిన వివరాలు యాప్‌లో నమోదు చేసుకుని లోకేషన్ ఆధారంగా సెల్‌ఫోన్ ఎక్కడ వినియోగిస్తున్నారో తెలుసుకోవచ్చన్నారు. ఇందుకు కృషి చేసిన సిబ్బంది కృష్ణను సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్సై మహేష్ అభినందించారు.

రేపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

ఆర్మూర్‌టౌన్ : పట్టణ శివారులోని పెర్కిట్ ఎంఆర్ గార్డెన్‌లో ఈనెల 17న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మినిమహానాడు నిర్వహిస్తున్నట్లు టీటీడీపీ పార్టీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యాదగౌడ్ తెలిపారు. ఆర్మూర్‌లో టీటీడీపీ నాయకులతో ఆయన మాట్లాడారు.

సీఎం కప్ టోర్నీ ప్రారంభం



నిజామాబాద్ రూరల్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు



ధర్పల్లిలో క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ జగన్

- ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు
- ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలంలో సోమవారం చీఫ్ మినిస్టర్ కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలను తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో మల్లేష్, జెడ్పీటీసీ సుమలత ప్రారంభించారు. మండలంలోని మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ఏర్పాటు చేశారు. ఇందులో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీలను మూడురోజుల పాటు నిర్వహిస్తున్నారు. వాలీబాల్ 9 జట్లు, కబడ్డీ 12, ఖోఖో 3 జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నాయి. ఇందులో భాగంగా తొలిరోజు సోమవారం వాలీబాల్ పోటీలను నిర్వహించామని ఎంపీడీవో మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, గ్రామ సర్పంచ్ నాగేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, నాయకులు గోపాల్‌రెడ్డి, బానోత్ ప్రేమ్‌నాయక్, సుధాకర్‌గౌడ్, శంకర్, లక్ష్మన్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి : ధర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారికహన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఇందల్‌వాయి..

ఇందల్‌వాయి : ఇందల్‌వాయి మండలంలోని గన్నారం జెడ్పీహెచ్ఎస్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రోజా, ఎంపీపీ రమేష్‌నాయక్, ఎంపీడీవో రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ పరిధిలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్–2023 క్రీడాపోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఐదు విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. ఎంపీడీవో లింగం, తహశీల్దార్ లత, ఎస్సై మహేశ్ హాజరై పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నేడు, రేపు కూడా పోటీలు కొనసాగనున్నాయి. విజేతలను జిల్లాస్థాయి పోటీలకు పేర్లు పంపిస్తారు. కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు ముత్యంరెడ్డి, ముత్యం, రాములు, కన్నీరాం, నరేష్ నాయక్, భూమయ్య, సతీష్‌రెడ్డి, ఎంపీఓ ఇక్బాల్, ఆర్ఐ రాజేశ్వర్, ఎస్ఏ రవీందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ : మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ క్రీడలను సోమవారం ప్రారంభించారు. పోటీలు మూడు రోజులు జరగనున్నాయి. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సర్పారెడ్డి, ఎంపీటీసీ గోవర్దన్, సర్పంచ్ లక్ష్మీ, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, సూపరిండెంట్ లక్ష్మీపతి, సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, పీఈటీలు నాగేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



గన్నారంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి : క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికోల్లాసంతో పాటు శారీరకదారుఢ్యం పెంపొందుతుందని డిచ్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు అన్నారు. సోమవారం మండలంలోని డిచ్‌పల్లి ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ – 2023 క్రీడా పోటీలను సర్పంచ్ గడ్డం రాధకిష్టారెడ్డి తో కలిసి తహసీల్దార్, ఎంపీడీవో లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆసది రవీందర్, ఎంపీటీసీ కొత్తూరు మానససాయి, ఎంపీవో నిట్టుకిషన్‌రావు, హెచ్ఎం సుదర్శన్, ఫిజికల్ డైరెక్టర్ రాము, అబ్బయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మోపాల్‌లో..



సిరికొండలోని హుస్సేన్‌నగర్‌లో..



డిచ్‌పల్లిలో తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..

అక్రమంగా మొరం తరలింపు



మొరం తవ్వకాలతో ఏర్పడ్డ భారీ గుంతలు

- సిరికొండ మండలంలోని గ్రామాల్లో..
- సొమ్ము చేసుకుంటున్న రెవెన్యూ, ఇతర శాఖలు

సిరికొండ : మండలంలోని వివిధ గ్రామాల్లో మొరం అక్రమ తరలింపు జోరుగా సాగుతోంది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కొందరు మొరంను అక్రమంగా తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైన ఫిర్యాదు చేస్తే తప్ప పట్టనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ వారి వైఖరి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. న్యావనంది గ్రామ శివారులోని చెన్నం చెరువులో నుండి గత కొన్ని రోజులుగా మొరంను అక్రమంగా తరలిస్తున్నారు. జేసీబీ నిర్వాహకులు ట్రాక్టర్లను అద్దెకు తీసుకొని మొరంను యథేచ్ఛగా తరలిస్తున్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే మొరంను, నల్లమట్టిని తరలిస్తున్నారు. న్యావనంది గ్రామానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి తన జేసీబీ ద్వారా మొరంను అక్రమంగా విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. కొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీలు ఒక ట్రాక్టరు ట్రిప్పుకు రూ. 100 వసూలు చేస్తూ మొరంను అమ్ముకుంటున్నట్లు తెలిసింది. చెరువుల్లో చాలా లోతులో నుండి మొరంను తోడుతుండటంతో గుంతలు ప్రమాదకరంగా ఏర్పడుతున్నాయి. తాటి చెట్టు కంటే ఎక్కువ లోతులో నుండి మొరంను తోడేస్తున్నారు. చెరువు కట్టలకు అతి సమీపంలో నుండి మొరం తవ్వకాలు చేస్తుండటం వల్ల కట్టలకు నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు. వర్షాకాలంలో చెరువులు పూర్తిగా నిండుకుండలా నిండుతాయి. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లినప్పుడు కాని ఎవరైన చెరువులో ఈతకు వెళ్లిన వారు మొరం తవ్వకాలతో ఏర్పడిన గుంతల్లో మునిగిపోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.



ట్రాక్టర్లలో మొరం నింపుతున్న జేసీబీ

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



జక్రాన్‌పల్లి : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని తూకం వేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. రైతులకు సబ్సిడీపై సోయాబిన్, పచ్చిరొట్ట ఎరువులను వెంటనే అందించాలన్నారు. చాంద్‌మియాబాగ్ సర్పంచ్ కిషన్‌నాయక్, కిసాన్ మోర్చా నాయకులు దినేష్, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ నాగారం : పద్మశాలి ఎల్లమ్మగుట్ట 32వ తర్ప నూతన కార్యవర్గాన్ని ఆదివారం రాత్రి జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి, పట్టణ అధ్యక్షుడు వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా రాపెల్లి ఉత్తమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తేలి ప్రదీప్‌కుమార్, ఉపాధ్యక్షులు అంకం బాల్‌కిషన్, కార్యదర్శి నవీన్‌కుమార్, మాణిక్యం, కోశాధికారి చాట్ల గణేశ్, కోఆప్షన్ మెంబర్ చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పుల్గం హన్మాండ్లు, మురళి, సత్యపాల్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

వేతన చట్టాన్ని అమలు చేయాలి

ఖలీల్‌వాడి : ఉపాధి కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి, ప్రతి కూలీకి 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజుకు కూలీకి రూ. 600 చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి కూలీల సమస్యలపై జరిగిన ధర్నాకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రోజుకు ఉపాధి కూలీల రెక్కల కష్టానికి రూ.257 తగ్గకుండా చెల్లిస్తామని చట్టంలో పేర్కొంటే రోజుకు కనీసం రూ.30 నుంచి రూ.120 కూడా కూలి రావడం లేదన్నారు. ఏఐపీకేఎంఎస్ సర్వేలో ఈ విషయం తేలిందన్నారు. ప్రమాదబీమా ఇవ్వాలని, జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే గంగాధర్, జిల్లా అధ్యక్షులు సిహెచ్ సాయి గౌడ్,ప్రధాన కార్యదర్శి జి కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు పి రాజేశ్వర్, సహాయ కార్యదర్శి నజీర్, కోశాధికారి బి అశోక్, నాయకులు ఈ రమేష్, పెద్దన్న అని కట్ట రాములు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ధర్నా చేస్తున్న ఉపాధిహామీ కూలీలు, ఏఐపీకేఎంఎస్ నాయకులు

నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని బాడ్సి సొసైటీ పరిధిలో మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ధర్పల్లి జెడ్పీటీసీ, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మొక్కజొన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

‘కంటివెలుగు’ను వినియోగించుకోవాలి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గాంధీనగర్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని మండల జడ్పీటీసీ బొల్లాంక సుమలత, సర్పంచ్ అనూషలు ప్రారంభించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరం వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని, అవసరం ఉన్న వారికి అద్దాలు పంపిణీ చేయటం జరుగుతుందని జడ్పీటీసీ సుమలత తెలిపారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వైద్యులను ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, నాయకులు ప్రేమ్‌నాయక్, గోపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి : ధర్పల్లి మండలంలోని సీతాయిపేట్ గ్రామంలో కంటివెలుగు శిబిరంను ఎంపీపీ నల్ల సారికహన్మంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లొక్కిడి విజయరాములు, వైద్యురాలు భారతి తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచ్ అనూష

సమాచారం..

నేడు పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్



అశోక్‌సాగర్ వద్ద పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీ

నిజామాబాద్ నాగారం : అశోక్‌సాగర్ వద్ద ఫీడర్ పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీ కారణంగా మంగళవారం ఉదయం పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్ ఉంటుందని మున్సిపల్ కమీషనర్ చిత్రామిశ్రా తెలిపారు. నగరంలోని సుభాష్‌నగర్, నాందేవాడ, గంగాస్థాన్, హమాల్‌వాడీ, దుబ్బ, గౌతంనగర్, కంఠేశ్వర్, చంద్రశేఖర్‌కాలనీ, ఎల్లమ్మగుట్ట, పోచమ్మగల్లీ, గోల్‌హనుమాన్, అర్సపల్లి, మాలపల్లి, అహ్మద్‌పూరకాలనీ, హబీబ్‌నగర్ ప్రాంతాల్లో నీరు సరఫరా కాదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

ఆధ్యాత్మికం

నరసింహస్వామి ఆలయంలో ఉత్సవాలు



ఇందల్వాయి : ఇందల్వాయి గ్రామంలోని లక్ష్మి నరసింహస్వామి ఆలయ 6వ వార్షికోత్సవాలను సోమవారం ఆలయ అర్చకులు గోపాలాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్న దానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తెమ్మ, ఎంపీటీసీ సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,జెగ్గ రాములు, పాశం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నీరడి లక్ష్మణ్‌ను తొలగించాం

- బీఎస్పీ అర్బన్ కమిటీ రద్దు

నిజామాబాద్ నాగారం : బహుజన సమాజ్ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కమిటీని రద్దు చేయడంతో పాటు, అర్బన్ కమిటీ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్‌ను పదవి నుండి తొలగించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు పల్లికొండ నర్సయ్య తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ భరోసా సభకు సంబంధించిన జన సమీకరణ సమాచారాన్ని జిల్లా కమిటీకి ఇవ్వలేదని, బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేశారనే అభియోగంపై జిల్లా కమిటీలో చర్చించి తీర్మానం చేశామన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,450	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,581	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	30	50
బెండకాయ	30	60	గాజరుగడ్డ	20	30
బీరకాయ	30	60	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	50	70	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	50	70	గోబిపువ్వు	20	40
పాలకూర	60	80	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	50	70
పుదీనా	30	50			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– కస్టడీ– 1.25,7.25,10.25
ఛత్రపతి(హిందీ)– 4.30
స్క్రీన్–2– సంగీతం స్కూల్–10.40,7.30
విరూపాక్ష–1.35,10.30
ఉగ్రం –4.30
స్క్రీన్–3 – ది స్టోరీ ఆఫ్ ఎ –10.50
కేరళ స్టోరీ(తెలుగు) –1.45,7.30,1030
కేరళ స్టోరీ(హిందీ)–4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– ది కేరళ స్టోరీ(హిందీ)–10.05,1.05, 7.20,10.20
గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ3డీ (ఇంగ్లీష్)– 4.05
స్క్రీన్–2– గార్డియన్స్ ఆఫ్ గెలాక్సీ–3డీ (ఇంగ్లీష్),12.20
కస్టడీ– 6.30,9.40
స్క్రీన్–3– ది కేరళ స్టోరీ(తెలుగు)– 10.20,1.20
1871(హిందీ)–4.25
ఛత్రపతి(హిందీ)– 7.05
సంగీతం స్కూల్–9.50
స్క్రీన్–4– భువనవిజయం–10.30
ఫర్హానా –1.20
పొన్నియిన్ సెల్వన్ భాగం 2–4.20సంగీతం స్కూల్–7.50
ఉగ్రం–10.40

దేవి — కస్టడీ
నటరాజ్ — ఉగ్రం
లలితామహల్ — రామబాణం
విజయ్ — విరూపాక్ష

భానుడి భగభగ.. జనం విలవిల..




ఎండకు గొడుగులు పట్టుకొని వెళుతున్న పాదచారులు

ప్రచండ భానుడి ప్రతాపానికి జనం విలవిలలాడుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు కాలు బయటకు పెట్టేందుకే భయపడిపోయారు. అత్యవసర పరిస్థితిలో కొందరు ఇలా మాస్కులు, గొడుగులు, టోపీలతో బయటకు వచ్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్ నిజామాబాద్



బైక్‌పై స్కార్ఫ్ కట్టుకొని వెళ్తున్న వాహనదారులు

